# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.12.08.2025.

**స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై ముఖ్య అధికారులతో నిర్వహించిన సమీక్షలో పాల్గొన్న నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్., గారు.**

స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ది.15.08.2025 తేదిన ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరగబోతున్న స్వాతంత్ర వేడుకల భద్రత ఏర్పాట్లపై ఈ రోజు ది.12.08.2025 తేదిన **నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారు మరియు జిల్లా కలెక్టర్ శ్రీ జి.లక్ష్మి షా ఐ.ఏ.ఎస్., గార్ల** ఆధ్వర్యంలో పోలీసు అధికారులు మరియు జిల్లా అధికారులతో ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియం నందు ఆయా శాఖల అధికారులు చేయు ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్ గారు మాట్లాడుతూ... స్వాతంత్ర వేడుకలలో పాల్గొనడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, మినిస్టర్లు మరియు వి.వి.ఐ.పి.లు/వి.ఐ.పి.లు మరియు ప్రజలు ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంకు విచ్చేస్తారు. ఈ నేపథ్యంలో స్టేడియం పరిసర ప్రాంతాలలో సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని చేయు కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్ల గురించి, వేడుకల్లో కంటిజెన్సీ బృందాలు కవాతు ఏర్పాట్ల గురించి, ట్రాఫిక్ ఏర్పాట్ల గురించి కూలకుషంగా చర్చించడం జరిగింది.

స్టేడియం నందు మరియు పరిసర ప్రాంతాలలో భద్రతా పరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని ఉన్నత అధికారులుకు ఆదేశాలు జారి చేసారు. ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియం మరియు పరిసర

ప్రాంతాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అప్రమత్తంగా పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లపై మరియు ఇతర ప్రయాణికులకు వారి ప్రయాణంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఇతర మార్గాలను నిర్దేశించే విధంగా, వాహనాల రద్దీ ఏర్పడకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది.ఈ నేపధ్యంలో ఈ కార్యక్రమానికి విచ్చేయు ప్రముఖులకు మరియు ప్రజలకు లా & ఆర్డర్ మరియు ట్రాఫిక్ పరంగా ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు, బందోబస్తు ఏర్పాట్లలో ఎక్కడా అలసత్వం ప్రదర్శించకుండా భద్రతా పరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి ఆదేశాలు జారీచేయడంతో పాటు, తగు సూచనలను అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు, జిల్లా కలెక్టర్ శ్రీ జి.లక్ష్మి షా ఐ.ఏ.ఎస్.గారు, డి.ఐ.జి. ఐ.ఎస్.డబ్ల్యూ శ్రీ కె.ఆరిఫ్ హఫీజ్ ఐ.పి.ఎస్.గారు, డి.సి.పి.లు శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్.గారు, శ్రీ ఎస్.వి.డి ప్రసాద్ గారు, ఏ.డి.సి.పి.లు, ఏ.సి.పి.లు మరియు జిల్లా అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

★★★